

**మనసులో** ఉవ్వెత్తున లేస్తున్న అనుమానాల్నీ, శంకల్నీ ఓమూలకు నెట్టివెయ్యటానికి ప్రయత్నించినా తన కసాధ్యమైన పనే అయింది. తనలోని మార్పు సాధ్యమైనంతవరకు వేలెత్తి చూపడానికి ఆస్కారం లేకుండా కప్పిపుచ్చుకోటానికి ప్రయత్నించి దొరికి పోయింది ఎన్నోసార్లు. హృదయంలో ఎన్నో అడగాలనీ, తన మనసులో ప్రశాంతి నెలకొల్పాలనీ, అశాంతితో ఊపిరి ఆడక అనుకున్నది చాలాసార్లు. తీరా అతని వదనం చూడగానే తనలోని భావనలన్నీ తారుమారయి తన్ని వెక్కిరించేవి. "ఒంట్లో నలతగాఉందా, వినతా?" అని తన్ని బుజ్జగిస్తున్నప్పుడు, తనలోని మాలిన్యాన్నంతా అతని పాదాలపై ప్రక్షాళితం చేసుకోవటానికి తను ఎందుకు సందేహిస్తూంది? తన మనసూ, ఆలోచనలూ తనకే అర్థం కాకుండా నిలువునా రంపపుకోత కోస్తున్నాయి. 'ఈ బాధకు విముక్తి ఎప్పుడో!' ధారగా కురుస్తున్న వర్షపు నీట్లోకి సాలోచనగా చూస్తూ తల గోక్కుకుంది వినత. పొద్దుటినుంచీ ముసురుపట్టి ఒకటే వాన. అసలే బ్రతుకుమీద విసుగ్గా ఉన్న తనకు ఈ వానతో మరీ విరక్తి పుడుతూంది.

ఆ రోజున...ఆరోజున తనంత అదృష్టవంతురాలు వేరే ఎవరూ లేరనుకున్నది. ఈ మాట ఇప్పటికయినా ఎవరైనా అంటారు. మొన్న పండక్కి రాజమండ్రి వెళ్లినప్పుడు అమ్మ అన్న మాటలు గుర్తుకు వచ్చినప్పుడల్లా పేలవమైన నవ్వు వెలుస్తుంది పెదవుల మీద.

"దానం కొద్దీ బిడ్డలు, పూజకొద్దీ పురుషుడు అంటారు. నీవు కిందటి జన్మలో మంచిపూజ చేసుకున్నావే, వినతా! శేఖర్ నిజంగా చెప్పుకోదగిన వ్యక్తి. అందునా నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నాడు. మీ దాంపత్యానికి లోటేమిటి? నీవు నాకు గుర్తువచ్చినప్పుడల్లా తృప్తి మిగులుతుంది." అమ్మ కళ్లలోని సంతోషాన్నీ, సంతృప్తినీ, వెలుగునూ చూసి తను మూగదై అయింది. ఆక్షణంలో తనలో రేగిన ఆవేదన ఎలా వెల్లడిస్తుంది? అసలా వేదన చెప్పగలిగేదేనా? తన

అర్థం ఏమిటి? లోకంలో నలుగురి దృష్టిలో ఎంత హీనంగా చూడబడతాను! మనముందు ఎంతో ధైర్యం చెప్పి, తెల్లవారగానే నా ముఖం ఎక్కడ కని పిస్తుందో అని తలుపులు మూసుకునేవారు ఎంతమందో ఉంటారు.

"వీటన్నిటికీ మించినది—నాకు పిల్లలంటే ప్రేమే గాని అయిష్టం, అసహ్యం లేవు. నాకూ నలుగురు పిల్లలు పుట్టాలనీ, నేనూ నలుగురిలా సుఖపడాలనీ నాలో కోరిక ఉన్నది. నా ఆలోచనలకు జతగా నిరుపమకు బాబు పుట్టడం, అక్కడ [illegible]పోసిలు ఇవన్నీ నా మనసు స్వస్థత మింగివేశాయి. ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితులు. ఈ మాట చెప్పగానే, నామీద చూపే ఈ ఆదరణ అంతా వ్యర్థమవుతుందేమో అనే భయం.

"నేను ఎదటి మనిషినించి కోరుకునేది ప్రేమ, చిరునవ్వు, ఆనందం, ఆప్యాయత. ఇంతకంటె ఏమున్నా నేను భరించలేను. ముఖ్యంగా జాలిని నేను ఏవగించు కుంటాను.

"నేను ఇన్నాళ్లూ నా మనోవేదన మీకు చెప్పని కారణం ఇదే! ఇంతకంటె నా మనసులో మరో కల్మషం లేదు!" అతని కళ్లలోకి సూటిగా చూడలేక కళ్ళు మూసుకున్నది వినత. తనతల ఆప్యాయంగా శేఖర్ నిమురుతాడనీ, తను చెప్పినవన్నీ వట్టి భ్రమలని తోసి పుచ్చుతాడనీ అనుకున్నది వినత. కాని శేఖర్ ఏమీ మాట్లాడలేదు. కిటికీ దగ్గిర నిలబడి దేన్నో దీక్షగా వీక్షిస్తున్నాడు. తను ఇంతకుముందు మథనపడినదంతా నిజమైనందుకు వినత విషాదంగా నవ్వుకుంది.


"క్షమించండి! మనిషికి ఎన్నో ఆశలు, కోరికలు ఉండటం సహజం! తను కోరుకున్నవి అందకుండా పోయినప్పుడు, నిరాశ, నిస్పృహపడటం కూడా అసహజం కాదు. కాని తన మనశ్శాంతికోసం ఏపనైనా చేయక తప్పదు. నన్ను పట్టి పీడిస్తున్న సమస్య ఇదే. శేఖర్! నేను మీకు ఏవిధమైన సంతోషం సంతృప్తి ఇవ్వలేని దాన్ని! ప్రయోజనంలేని స్త్రీని! లోకం దృష్టిలో చెప్పాలంటే గొడ్రాలిని! నావల్ల మీకు సుఖంలేదు. నా కోరికను మీరు మన్నిస్తానంటే ఒకమాట చెబుతాను. మీరు వేరొక స్త్రీని వివాహం చేసుకోండి, శేఖర్! నేను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తాను. అప్పుడుగాని నా.."

"వినతా!" చటుక్కున వెనక్కు తిరిగి ఆమె దగ్గిరికి వచ్చి రెండు చేతుల్లోకి ఆమె ముఖాన్ని తీసుకున్నాడు. "ఎందుకిలా నన్ను మాటలతో చిత్రవధ చేస్తావు? ఇన్నాళ్ల నా సాహచర్యం చేసి ఇదేనా నన్నర్థం చేసు కున్నది? నీ నోటినుంచి ఆ మాటు లెలా వచ్చాయి? లేని పోనివన్నీ ఊహించుకుని, నువ్వు బాధపడి, నన్ను గాయ పరుస్తున్నావు. నా ముఖంలోకి సూటిగా చూసి అను ఇందాకటి మాటలన్నీ!

"వినతా! నన్ను క్షమించు. ఇంతసేపు నేను మౌనంగాఉన్న కారణం నీమీదఉన్న ఆశలన్నీ పోయి కాదు. నా ప్రేమదేవత నర్థంచేసుకోలేక ఇన్నాళ్లూ ఎంత కఠినంగా ప్రవర్తించావా అని. నిన్ను ఓదార్చి ఎలా నచ్చచెప్పాలా అని! నీవు తెలుసుకున్నదంతా అసత్యం అని ఎలా నిరూపించాలా అని!

"కానీ వినతా! నీవనుకున్నన్ని ఆశలు, కోరికలు నాలో లేవు. నేను ఇప్పుడు కోరుకునేది నా వినతను. నా వెనకటి వినతను! జీవితమంతా కాచి వడబోసినట్లు మాట్లాడే ఈ వినత నాకక్కర్లేదు. చిలిపిమాటలతో నాకు అనుక్షణం కొత్త ఆనందం, అనుభూతిని చవి చూపే నా అసలైనదానివి కావాలి.

"అన్నీ మరిచిపో వినతా! మరిచిపో. నీవు విన్నది, కన్నది ఒక కలలా భావించుకో! ఈరోజుల్లో డాక్టర్ మాటే వేదవాక్యం కాదు. దైవబలం ఉన్నంతవరకూ మనల్ని ఎవరూ ఏమీ అనలేరు. చెయ్యలేరు. నీ



గజబలుడు

ఫోటో— ప్రభాకర్ మహాదిక్ (బొంబాయి-28)

కోరికలు ఫలించేరోజు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం!

"జీవితమంటే నిరాశ,నిస్పృహ, దుఃఖంకాదు,వినతా! ఇంకా మనం అనుభవించవలిసినవి ఎన్నో ఉన్నాయి. నామీద నీకు ఏమాత్రం గౌరవంఉన్నా, జరిగినదంతా మరిచిపో! మన జీవితాల్లోకి ప్రవేశించబోయే శుభ పరిణామాల కోసం నిరీక్షిద్దాం! తప్పకుండా ఆక్షణాలు వస్తాయి! నాకా నమ్మకం ఉంది." శేఖర్ కంఠం కొత్తగా పలికింది. అతని కన్నుల్లో ఏదో కొత్తవెలుగు నిండి మెరుస్తోంది.

ఇన్నాళ్లూ తను అతన్ని అపార్థం చేసుకుని ఎంత అవివేకంగా ప్రవర్తించిందీ తెలుసుకోగానే తనలో తనే పశ్చాత్తాపపడింది వినత. ఆమెలోని శంకలూ, అను మానాలూ, నిరాశలూ అన్నీ పటాపంచలయినాయి. ఆమె కిప్పుడు తన జీవితం నిస్సారమనిపించటంలేదు. ఏవో కొత్త అందాలూ, ఆశలూ తళుకులీనుతూ ఆమె లో అనేకమైన మృదుభావనలను రేకెత్తిస్తూ మురి పించాయి. శేఖర్‌కు వేరే సమాధానం ఏమీ చెప్పలేక, తృప్తిగా అతనిలో ఒదిగిపోయింది. ★